# ఎములాడ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం

- ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేద్దాం
- సేవ చేసేందుకే మీ ముందుకువచ్చా..
- ఒకసారి అవకాశం కల్పించండి
- మీ మధ్యే ఉంటూ.. సమస్యలన్నీ పరిష్కరిస్తా
- బీఆర్ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- శాత్రాజుపల్లి, నాంపెల్లిలో ఇంటింటా ప్రచారం




శాత్రాజుపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పక్కన మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, నాయకులు

వేములవాడ రూరల్, అక్టోబర్ 29: ఎములాడ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేద్దాం.. ముచ్చటగా ముడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకుందాం. తాను డబ్బులు సంపాదించుకోవడానికి రాజకీయాల్లో రాలేదని.. ప్రజా సేవ చేయడానికి వచ్చానని.. ఒకసారి తనకు అవకావం ఇవ్వండి.. అని వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఓట్లు అభ్యర్థించారు. ఆదివారం ఆయన వేములవాడ మున్సిపల్ పరిధి అనుబంధ గ్రామాలైన శాత్రాజుపల్లి, నాంపెల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించగా, మహిళలు పెద్దఎత్తున స్వాగతంపలికారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ, తాను ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మీ మధ్యే ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. నమక్మంతో ఓటేయండి, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తానన్నారు. తనకు సేవ చేయడమే తప్పా.. మోసం చేయడం రాదన్నారు. వేములవాడ ప్రాంతాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని స్పష్టంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి గడపగడపకూ వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఆయన వెంట జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, రేగులపాటి కృష్ణదేవరావు, కౌన్సిలర్లు రెండుమిద్దెల విజయ, నిమ్మశెట్టి విజయ, జడల లక్ష్మి, నీలం కళ్యాణి, కుమార్, పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, నాయకులు సలీం, జడల శ్రీనివాస్, నీలం శేఖర్, మ్యాకల శ్రీనివాస్, క్రాంతి, రఘు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



శాత్రాజుపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ ప్రచారంలో పాల్గొన్న మహిళలు

# అవకాశాలను అందిపుచ్చుకోవాలి



నర్సింగాపూర్‌లో యువకులతో మాట్లాడుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్
- నర్సింగాపూర్‌లో యువతతో మాటామంతి
- గ్రామంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు హామీ

బోయినపల్లి, అక్టోబర్ 29: ప్రతీ అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలి.. అది ప్రభుత్వ రంగమైనా.. ప్రైవేట్ రంగమైనా.. స్వయం ఉపాధి అయినా సరే.. ముందుకు సాగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమా ర్ సూచించారు. ఆదివారం ఆయన నర్సింగాపూ ర్ గ్రామంలో యువకులతో మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ, యువత పట్టుదలతో శ్రమించి, ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. తన రాజకీయ జీవిత ప్రస్థానాన్ని వినోద్ యువతకు వివరించారు. కాలేజీలో విద్యార్థి సంఘం రాజకీయాల్లో.. తర్వాత క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చిన తీరు గురించి చెప్పారు. సీఎం కేసీఆర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు అనుసరించిన వ్యూహాన్ని వివరించారు. నర్సింగాపూర్‌లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

### అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. బోయినపల్లి మండ లం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రేగుల సాయిలు గ్రామానికి చెందిన అల్లం లక్ష్మి ఇంటిలో అద్దెకు ఉంటున్నా డు. శనివారం విద్యుదాఘాతంతో ఇంట్లోని సామగ్రి, దుస్తులు ఇతర సామగ్రి పూర్తిగా దగ్ధం కాగా, బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం ఆయన పరామర్శించారు. తక్షణమే సాయం అందించాలని, డబుల్ బెడ్రూం ఇంటి అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫోన్ ద్వారా సూచించారు. సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఇక్కడ సర్పంచ్ జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, సిబ్బంది ఉన్నారు.

# గూలాబీ గూటికి పోతుగల్ బీజేపీ నేతలు

- మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన అమాత్యుడు



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నేత కోల కృష్ణ

ముస్తాబాద్, అక్టోబర్ 29: పోతుగల్ గ్రామానికి చెందిన 25మంది బీజేపీ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో గూలాబీ గూటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి అమాత్యుడు రామన్న కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. మంత్రి కేటీఆర్ సహకారంతోనే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, మరోసారి గెలిస్తే మరింత ప్రగతి సాధిస్తుందనే నమ్మకంతోనే బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరామని నాయకులు తెలిపారు. పోతుగల్‌కు చెందిన కోల కృష్ణ, కోల సతీశ్, శేఖర్, రమేశ్, కనకయ్య బండ సతీశ్, యువ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, సర్పంచ్ తన్నీరు గౌతంరావు, పోతుగల్ సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపురావు, సీనియర్ నాయకులు పూర్ణచందర్‌రావు, వెన్నమనేని శ్రీనివాస్‌రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్‌తో దేశెట్టి నాని, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బాపురావు



సతీశ్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

# 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్సా..? 24 గంటలిచ్చే బీఆర్ఎస్సా

- ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి
- ఢిల్లీకి గులాం చేసే కాంగ్రెస్, బీజేపీలు మనకు అవసరమా..?
- అభివృద్ధి చేసేటోన్ని.. మరోసారి ఆశీర్వదించండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- మల్యాల మండలంలో విస్తృత ప్రచారం



రాంపూర్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్యాల, అక్టోబర్ 29: 'ఎన్నికలు వచ్చాయి. ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలతో గ్రామాల మీద పడ్డయి. కాం గ్రెస్ అన్నీ ఫేక్ హామీలు ఇస్తున్నది. కర్ణాటకలో వ్యవసాయానికి పుష్కలంగా కరెంట్ ఇస్తామ ని నమ్మించి మోసం చేసింది. అక్కడ మూడు గంటల కంటే ఎక్కువ ఇస్తలేరు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తుంటే ఏం చేయలేక చేతులెత్తేసింది. ఇక్కడ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా సాగుకు మూడు గంటలే చాలు అంటున్నడు. నేనొక్కటే అడుగుతున్నా.. 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్ కావాలా..? 24 గంటల నిరంతర విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా..? మీరే ఆలోచిం చుకోండి' అంటూ చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మల్యాల మండలంలోని రాజారాం, పోతారం, ఓగులాపూర్, రాంపూర్‌లో సుంకె రవిశంకర్ స్థానిక నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. కాగా గ్రామాల్లో సుంకె రవిశంకర్‌కు అడ గడుగునా మహిళలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ మాట్లాడారు. తెలంగాణలో పదేండ్ల క్రితం ఉన్న పరిస్థితులకు, ప్రస్తుత పరిస్థితులకు ఉన్న తేడాను ప్రజలు గమనించాలని సూచించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఘననీయమైన అభివృద్ధి జరిగిందని వివరించారు. ప్రత్యేకంగా సాగునీటి ప్రాజెక్టుల వల్ల నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. సమైక్య పాలనలో మల్యాల, కొడిమ్యాల, గంగధర మండలాలు కరువుతో అల్లాడేవని వాపోయారు. కానీ స్వపరిపాలనలో నియోజకవర్గంలో నిర్మించిన ఎల్లంపల్లి నుంచి నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటి పంపింగ్, ఎస్సారెస్పీ పునర్జీవ పంప్‌హౌజ్ నిర్మాణం, వరదకాలువకు తూములు నిర్మించి గొలుసుకట్టు చెరువులను నిం పడం వల్ల కోనసీమలా మారిందన్నారు. సబ్బండ వర్ణాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుంటే కాం గ్రెస్, బీజేపీలు కండ్లు మండించుకుంటున్నయని మండిపడ్డారు. పథకాలకు అడ్డుపడుతున్నరని, ఢిల్లీ గులాంలైన కాంగ్రెస్, బీజేపీ మనకు వద్దే వద్దని, వచ్చే ఎన్నికల్లో వారికి గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ పెట్టుబడి సాయం అందజేస్తుంటే రైతుబంధు ఉత్తదే అన్న ఉత్తమ్ కావాలో? రైతును రాజును చేసిన కేసీఆర్ కావాలో ప్రజలే ఓ సారి ఆలోచించాలన్నారు. ఎన్నికలు ఉండడంతో అన్ని పార్టీల నాయకుల కల్లబొల్లి మాటలు చెబుతూ పల్లెల్లోకి వస్తున్నారని, వారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఏం చేశారో నిలదీయాలని ప్రజలకు సూచించారు. మరోసారి సీఎంగా కేసీఆర్ కావాలంటే ప్రజలు తమ అభిప్రాయాన్ని ఓటు రూపంలో మలిచి స్థానికంగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. 'ఏ కష్టం వచ్చిన అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేసేవాడిని.. మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే... మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని' స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, జడ్పీటీసీ కొండపలుకుల రామోహన్‌రావు, జడ్పీ కో–ఆప్షన్ సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, సహకార సంఘాల అధ్యక్షులు ముత్యాల రాంలింగారెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, బోయినిపల్లి మధుసూదన్‌రావు, వైస్ ఎంపీపీ పోతాని రవి, సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, ఎడిపల్లి సుగుణాఅశోక్, పొన్నం సరోజనామల్లేశం, గొడుగు కుమారస్వామి, సుంకె లచ్చయ్య, బద్దం తిరుపతి, నాయకులు తైదల శ్రీలత, కాకెర సుదర్శన్‌రెడ్డి, పిట్టల శ్రీను, ముద్దం చందు, కోటేశ్వర్‌రావు, కట్కూరి నాగార్జున, బోయినిపల్లి మనోజ్, బట్టు విజయ్, తదితరులు పాల్గొన్నారు.